జాతీయ తెలుగు దినపత్రిక

# ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం



## భద్రాద్రి కొత్తగూడెం

సోమవారం | 1 | డిసెంబర్ | 2025 ◆ పేజీలు : 5

## భద్రాద్రి వాసికి దక్కిన అరుదైన గౌరవం

- హర్యానా గవర్నర్ చేతులమీదుగా అవార్డు అందుకున్న ధరణి ఫౌండేషన్




**భద్రాచలం టౌన్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి)** భద్రాచలం ఏజెన్సీ వ్యాప్తంగా వివిధ సామాజిక సేవలు చేస్తూ పేదల ఆప్యాయత అనురాగాలు, మన్ననలు పొందుతున్న ధరణి ఫౌండేషన్ కు అరుదైన గౌరవం లభించింది. శారదా ఎడ్యుకేషనల్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన నేషనల్ ఐడియల్ అవార్డు ప్రధానోత్సవంకు ధరణి ఫౌండేషన్ వ్యవస్థాపకురాలు కనగాల చైతన్య ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఆదివారం హైద్రాబాద్ లోని బిర్లా ఆడిటోరియం నందు జరిగిన ప్రధానోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హరానా గవర్నర్ బండారు దత్తత్రేయ, ఎమ్మెల్సీ దాసోజు శ్రవణ్ లు హాజరై అవార్డును చైతన్యకు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా భద్రాచలం పట్టణ ప్రముఖులు, ఏజెన్సీ ప్రజలకు చైతన్యకు శుభాకాంక్షలు తెలియజేశారు.





### చారిత్రాత్మక ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభానికి...

# సమగ్ర ఏర్పాట్లు చేయాలి

- అధికారులు క్రమశిక్షణతో బాధ్యతలు నిర్వర్తించాలి
- ♦ ఉమ్మడి ఖమ్మం జిల్లాలోరహదారులు, నీటిపారుదల, విద్యుత్ రంగాల అభివృద్ధి
- ♦ గోదావరి జలాలను ప్రతి ఎకరకు చేరవేసే దిశగా అడుగులు

**ముఖ్యమంత్రి పర్యటన ఏర్పాట్ల సమీక్షలో రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్, సహకార, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు**

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 30, ప్రజా జ్యోతి** డిసెంబర్ 2న భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఏర్పాటు చేసిన డాక్టర్ మన్మోహన్ సింగ్ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ ప్రారంభోత్సవానికి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి పర్యటన సందర్భంగా ఏర్పాట్లను రాష్ట్ర వ్యవసాయ, సహకార మార్కెటింగ్, చేనేత శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఆదివారం పరిశీలించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, అశ్వరావుపేట శాసనసభ్యులు జారే ఆదినారాయణ, పినపాక శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్, జిల్లా ఎస్పీ రోహిత్ రాజు, రాహుల్ తదితర అధికారులు పాల్గొనగా మంత్రి తుమ్మల నాగేశ్వర రావు ముందుగా శిలాఫలకం ఏర్పాట్లను పరిశీలించి పలు సూచనలు చేశారు. అనంతరం యూనివర్సిటీ ప్రాంగణాన్ని పర్యవేక్షించి, జరుగుతున్న పనుల పురోగతిని వివరంగా తెలుసుకున్నారు. సభాస్థలాన్ని సందర్శించిన మంత్రి అక్కడ జరుగుతున్న ఏర్పాట్లపై అధికారుల

మిగతా 2 లో...







## 37 మంది మావోయిస్టుల లొంగుబాటు



- ♦ లొంగిపోయిన 27 మందిపై 69 లక్షల రివార్డు

**చర్ల, నవంబర్ 30 (ప్రజా జ్యోతి ):** ఛత్తీస్ గఢ్ లోని దంతెవాడలో ఆదివారం ముప్పై ఏడు మంది మావోయిస్టులు లొంగిపోయారు. ఈ నక్సలైట్లలో ఇరవై ఏడు మంది పై మొత్తం 65లక్షల రివార్డ్ ఉన్నది. లొంగిపోయిన నక్సలైట్లలో భైరామ్ గఢ్ ఏరియా కమిటీ, ఇంద్రావతి ఏరియా కమిటీ మాడ్

మిగతా 2 లో...

## ముగిసిన కోల్ ఇండియా స్థాయి కబడ్డీ పోటీలు

- ♦ వేడుకలకు హాజరైన సీఎండీ ఎన్.బలరామ్
- ♦ విన్నర్ గా డబల్యూ సి ఎల్ జట్టు, రన్నర్ గా సింగరేణి జట్టు





**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 30 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కొత్తగూడెం ఏరియా ఆధ్వర్యంలో 2025–26 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రొఫెసర్ జయ శంకర్ స్టేడియం రుద్రంపూర్ నందు గత 3 రోజులపాటు నిర్వహించిన కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ పోటీల ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిధి గా సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ హాజరై విజేత టిమ్ లకు బహుమతుల ప్రధానం చేశారు. ఈ సంధర్భముగా సింగరేణి ఛైర్మన్ మేనేజింగ్ డైరక్టర్ ఎన్.బలరామ్ మాట్లాడుతూ... 2025–26 ఆర్థిక సంవత్సరానికి సింగరేణి సంస్థ కోల్ ఇండియా స్థాయి పురుషుల కబడ్డీ విజయవంతంగా నిర్వహించుకోవటం చాలా సంతోషం అని గత మూడు రోజులుగా నిర్వహించిన పోటీలలో 8 అనుబంధ సంస్థలకు ప్రాతినిధ్యం వహిస్తున్న కబడ్డీ జట్టు క్రీడాకారులు పాల్గొన్న ఈ కబడ్డీ పోటీలలో క్రీడాకారులు అందరూ

మిగతా 2 లో...

## ఓటు చోరీపై విస్తృత ప్రచారం




**ఇల్లెందు, నవంబర్ 30, ప్రజాజ్యోతి:** పట్టణంలోని నెంబర్ 2 బస్తీ 7వ వార్డులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ కార్యదర్శి యండి ఇబ్రహీమ్ ఆధ్వర్యంలో ఆదివారం కేంద్ర ప్రభుత్వం బిజెపి పార్టీ దోచుకున్నటు వంటి ఓట్ చోరీ కార్యక్రమంలో విస్తృతంగా పాల్గొని ప్రచారం నిర్వహించారు. వార్డులోని ప్రజలకు బిజెపి పార్టీ చేసిన ఓట్ చోరీ లాంటి దుర్మార్గపు చర్యలను కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత రాహుల్ గాంధీ చొరవతో బిజెపి పార్టీ ప్రజలకు చేస్తున్నటువంటి దుర్మార్గపు చర్యలను ఎండగట్టి ఓట్ చోరీ నుండి ప్రజలకు విముక్తి కలిగిస్తామని ఓటర్ల ప్రతి గడపగడపకు తిరుగుతూ చైతన్యపరిచారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు గోపగాని రాజు గౌడ్, మారగాని శ్రీనివాస్, వెంకన్న, రాజు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి హాస్పిటల్ ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా షేక్ మహబూబ్



**ఇల్లెందు, నవంబర్ 30, ప్రజాజ్యోతి:** ఇల్లందు ఏరియా హాస్పిటల్ ఐఎన్టియుసి ఫిట్ సెక్రటరీగా షేక్ మహబూబ్ ను ఆదివారం నియమించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్టియుసి ఇల్లందు ఏరియా వైస్ ప్రెసిడెంట్ జె. వెంకటేశ్వర్లు, సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ గోచికొండ సత్యనారాయణ, ఏరియా హాస్పిటల్ డిప్యూటీ సీఎంఓ నరసింహారావు, సీనియర్ మెడికల్ ఆఫీసర్ శారదా దేవి, డాక్టర్ కశ్యప్, డాక్టర్ దీప్తి, ఏరియా హాస్పిటల్ మ్యాట్రిన్ సౌభాగ్య వేణి, స్టాఫ్ నర్స్ విజయలక్ష్మి , శాంత కుమారి, ఫార్మసిస్ట్ సునీత, ఏరియా హాస్పిటల్ సిబ్బంది పాల్గొన్నారు

## తొలిరోజు 19 నామినేషన్లు దాఖలు

- - 4 సర్పంచ్ 15 వార్డులకు నామినేషన్లు సమర్పించిన అభ్యర్థులు



**చంద్రుగొండ నవంబర్ 30 ప్రజా జ్యోతి** రెండో విడత నామినేషన్ల ప్రక్రియలో భాగంగా చంద్రుగొండలో ప్రారంభమైన నామినేషన్ ప్రక్రియలో ఆదివారం నాలుగు సర్పంచ్ 15 వార్డు సభ్యులకు నామినేషన్లు దాఖలైనట్లుగా జిల్లా ఎన్నికల సహాయ అధికారి బయ్యారపు అశోక్ తెలిపారు. మండల పరిధిలోని 14 గ్రామ పంచాయతీల గాను నాలుగు నామినేషన్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. అందులో దామరచర్ల గ్రామపంచాయతీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన నామినేషన్ కేంద్రంలో మద్దుకూరు గ్రామం నుంచి ఒక సర్పంచ్ అభ్యర్థికి నామినేషన్ దాఖలు కాగా.. గానుగపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో తుంగారం నుంచి ఇద్దరు సర్పంచ్ అభ్యర్థులు, గానుగుపాడు నుంచి ఒక సర్పంచ్ అభ్యర్థి, నామినేషన్ దాఖలు చేశారు, అలాగే 15 వార్డు సభ్యులకు కూడా నామినేషన్లు దాఖలు చేశారు. గానుగుపాడు నుంచి మాజీ సర్పంచ్ ఇండిపెండెంట్ అభ్యర్థిగా నామినేషన్ దాఖలు చేశారు. పోలింగ్ నామినేషన్ కేంద్రాల వద్ద ఇలాంటి అవాంఛనీయ ఘటనలు చోటు చేసుకోకుండా పోలీసులు 144 సెక్షన్ విధించి పోలీస్ బందోబస్తు నిర్వహించారు..

## ఉద్యోగవిరమణ చేసిన అధికారికి ఘన సన్మానం



**ఇల్లెందు, నవంబర్ 30, ప్రజాజ్యోతి:** సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలో ఉద్యోగ విరమణ పొందుతున్న ఏజియం (ఐఇ) యం. గిరిధర రావు, సిహెచ్పిలో జనరల్ అసిస్టెంట్ హేమంత్ కుమార్ లను వేర్వేరుగా ఏరియా జియం వి. కృష్ణయ్య, ఉన్నతాధికారులు శాలువాలతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భముగా జియం మాట్లాడుతూ వారు సింగరేణి సంస్థలో వివిధ హోదాలలో పనిచేశారని వారు చేసిన సేవలు మరువలేనివని, అంకితభావంతో పని చేసి అందరి మన్నలను పొందారన్నారు. వారి శేష జీవితం సుఖమయంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో యస్ఓటూ జియం రామస్వామి, ఏరియా ఇంజినీరు ఆర్వీ నరసింహ రాజు, డీజీయం (పర్సనల్) అజ్మీర తుకారాం, డీజీఎం (ఐఇ) ప్రభాకర్ రావు, అధికారుల సంఘ నేత చిన్నయ్య, గుర్తింపు సంఘ నేత లచ్చిరం, ప్రాతినిధ్య సంఘ ఉపాధ్యక్షుడు జె. వెంకటేశ్వర్లు, అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి భగవద్గీత పోటీలో భద్రాచలం విద్యార్థిని ప్రథమ బహుమతి



**భద్రాచలం టౌన్, నవంబర్ 30(ప్రజాజ్యోతి )** భద్రాచలం విశ్వ హిందూ పరిషత్ ఆధ్వర్యంలో ఇటీవల నిర్వహించిన రాష్ట్ర స్థాయి భగవద్గీత కంఠస్థ పోటీలలో (శిశు స్థాయి) భద్రాచలం తరపున పాల్గొన్న బాలిక సిద్ధ ఊర్విక ప్రథమ బహుమతిని గెలుచుకుని భద్రాచలం ఖ్యాతిని రాష్ట్ర స్థాయిలో నిలబెట్టింది. ఈ సందర్భంగా, బాలిక సాధించిన అద్భుతమైన విజయాన్ని అభినందిస్తూ విశ్వ హిందూ పరిషత్ భద్రాచలం ప్రఖండ కార్యకర్తలు ఒక ప్రకటన విడుదల చేశారు.సిద్ధ ఊర్విక ఈ గొప్ప విజయాన్ని సాధించడం నిజంగా అద్భుతం. ఇది ఆమె ప్రతిభకు, పట్టుదలకు నిదర్శనం. భగవద్గీతలోని శ్లోకాలను కంఠస్థం చేసి రాష్ట్ర స్థాయి పోటీల్లో ప్రథమ స్థానంలో నిలవడం మాకు ఎంతో గర్వకారణం" అని తెలిపారు. విజయాన్ని సాధించిన సిద్ధ ఊర్వికకు, ఆమెను ప్రోత్సహించిన తల్లిదండ్రులు శ్రీరామచంద్రమూర్తి గారికి వీహెచ్పీ తరపున హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ముమ్ముందు కూడా సిద్ధ ఊర్విక ఇలాంటి విజయాలు సాధించాలని, వేదాలను, ధర్మాన్ని నిలబెట్టే విధంగా ఉన్నతంగా ఎదగాలని విశ్వ హిందూ పరిషత్ ఆకాంక్షించింది.

## నియోజకవర్గ ఆర్య వైశ్య కార్పొరేషన్ ఇంచార్జిగా చింతల నియామకం



**భద్రాచలం టౌన్, నవంబర్ 30(ప్రజాజ్యోతి)** తెలంగాణా ఆర్యవైశ్య కార్పొరేషన్ భద్రాచలం నియోజకవర్గం ఇంచార్జిగా చింతల వినోద్ కుమార్ ను నియమిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య కార్పొరేషన్ ఇంచార్జి పోద్దుటూరి నాగేశ్వరరావు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆర్యవైశ్య మహాసభ తాజా మాజీ అధ్యక్షులు, అంతర్జాతీయ వాసవి క్లబ్స్ సమన్వయకర్త, వాసవీ క్లబ్స్ జిల్లా గవర్నర్ చారుగుళ్ల శ్రీనివాస్, ఆర్య వైశ్య మహాసభ తాజా మాజీ భద్రాచల నియోజక వర్గ చైర్మెన్ ఉడత నగేష్ కుమార్, కో చైర్మెన్ సముద్రాల అనిల్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా చింతల వినోద్ కుమార్ తెలంగాణ రాష్ట్ర ఆర్య వైశ్య కార్పొరేషన్ చైర్మెన్ శ్రీమతి కాల్వ సుజాత కి, జిల్లా ఆర్య వైశ్య కార్పొరేషన్ ఇంచార్జి పొద్దుటూరి నాగేశ్వరరావుకి కృతజ్ఞతలు తెలుపుతూ పేద ఆర్య వైశ్యుల ఆర్థిక అభ్యున్నతికి కృషి చేస్తానని తెలిపారు.

## వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయ కమిటీ ఎన్నిక....

- అధ్యక్షులుగా తౌడోజు బిక్షమయ్య





**టేకులపల్లి,నవంబర్ 30,ప్రజాజ్యోతి:** టేకులపల్లి మండల కేంద్రంలోని శ్రీమద్విరాట్ పోతులూరి వీర బ్రహ్మేంద్ర స్వామి ఆలయ నూతన కమిటీ అధ్యక్షునిగా తౌడోజు బిక్షమయ్యను ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతనంగా అధ్యక్షులుగా ఎన్నుకొని, ప్రధాన కార్యదర్శిగా నోముల భాస్కరాచారి,గత కార్యవర్గ కమిటీని కొనసాగించారు. ఎన్నికైన కమిటీ సభ్యులు బ్రహ్మంగారి ఆలయ అభివృద్ధికి కృషి చేస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో టేకులపల్లివిశ్వబ్రాహ్మణులు ధర్మపురి వీర బ్రహ్మాచారి, చంద్రగిరి రాధాకృష్ణ, కట్టుకోజ్వాల సురేష్ , చిలకమర్రి రామకృష్ణ, అన్నవరపు వెంకటేశ్వర్లు, బొడ్డుపల్లి బ్రహ్మాచారి, ఉరిమెల్ల యాదాచారి, ఆకారపు స్వప్న, గుంతోజు కృష్ణ, వజ్రాల పరిపూర్ణ చారి, మోత్కూరి రామాచారి, గజ్జల రామ్మోహన్ చారి, వెనగంటి రవీందర్, బౌరోజు బిక్షమయ్య, పంతంగి శ్రీను,నోముల భానుచందర్ ,పర్వతపు ఉపేంద్ర చారి ,గజ్జల శ్రీరామ్మూర్తి తోడోజు వెంకన్న, రాపాక జగన్, గజ్జల శంకరాచారి, మోత్కూరి సతీష్, ఉరిమెళ్ళ భరత్, రాపాక వాసు,ఉరిమెళ్ళ భరత్, చిలకమర్రి రామ్ బ్రహ్మాచారి, శంకరాచారి, హయగ్రీవ చారి,అక్కినపల్లి యాకంబ్రచారి, రాపాక వాసు, గద్దోజు రమేష్, కాగితాల వెంకటరమణ, వీరాచారి, బ్రహ్మయ్య, ఈశ్వరయ్య పాల్గొన్నారు.

## భారీ గంజాయి పట్టివేత

- 99 లక్షల 83000 పైగా విలువైన గంజాయి అక్రమ రవాణా
- ఇల్లందు డీఎస్పీ చంద్రభాను



**టేకులపల్లి,నవంబర్30,ప్రజాజ్యోతి:** మండలంలోని సాయన్నపేట క్రాస్ రోడ్డు సమీపంలో మూల మలుపు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా టేకులపల్లి పోలిసులు సంయుక్తంగా శనివారం సాయంత్రం 4:13 గంటల సమయంలో రూ.99లక్షల 83వేల గల 199.673కేజీల గంజాయిని 100 గంజాయి ప్యాకెట్లు కారు డిక్కీలో, మధ్య సీట్లో ఉన్నవి కార్ లో తరలిస్తున్నట్లు గుర్తించి వారిని అదుపులోకి తీసుకున్నారు.ఇల్లందు డీఎస్పీ చంద్రభాను తెలిపిన వివరాల ప్రకారం గంజాయిని కొనుగోలు చేసి ఆంధ్ర – ఒడిస్సా బార్డర్ నుండి రాజస్థాన్ కు తరలిస్తుండగా శనివారం టేకులపల్లి పోలీసులు సాయన్నపేట క్రాస్ రోడ్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా మారుతి కార్ లో ( ఏ పి 31 డి ఏ 4554 )కార్ డిక్కీలో, కార్ మధ్య సీట్లో ఉన్నవి. ఒడిస్సా నుంచి రాజస్థాన్ తరలిస్తున్న లాల్ సింగ్ చౌహన్ ని పట్టుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.లాల్ సింగ్ చౌహన్ పై ఇదివరకు మూడు కేసులు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో టేకులపల్లి సిఐ బత్తుల సత్యనారాయణ, టేకులపల్లి ఎస్సై ఆలకుంట రాజేందర్, బోడ్ ఎస్ఐ పి. శ్రీనివాస్ రెడ్డి, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# సింగరేణిలో అంతర్గత అభ్యర్థులకు వ్రాత పరీక్ష

**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 30 – ప్రజాజ్యోతి:** సింగరేణి కాలరీస్ కంపెనీలో ఖాళీగా ఉన్న జూనియర్ సానిటరీ ఇన్స్పెక్టర్ (టి&ఎస్ గ్రేడ్ –డి), జూనియర్ ఇన్స్పెక్టర్ (టి&ఎస్ గ్రేడ్ –డి ) పోస్టులను అంతర్గత అభ్యర్థులతో భర్తీ చేయుటకు ఆదివారము రోజున సింగరేణి మహిళా డిగ్రీ అండ్ పీజి కళాశాలలో వ్రాత పరీక్ష నిర్వహించటం జరిగింది. జూనియర్ సానిటరీ ఇన్స్పెక్టర్ (టి&ఎస్ గ్రేడ్ –డి) '10' ఖాళీ కు గాను అర్హులయిన '28' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '27'' మంది అభ్యర్థులు హాజరయ్యారు. జూనియర్ ఇన్స్పెక్టర్ (టి&ఎస్ గ్రేడ్ –డి) '12' ఖాళీలకు గాను అర్హులయిన '15' మంది అభ్యర్థులకు హాల్ టికెట్లు జారీ చేయగా, '14 ' మంది అభ్యర్థులు హాజరయ్యారు.



ఈ వ్రాత పరీక్ష సెక్యూరిటీ, విజిలెన్స్ సిబ్బంది పర్యవేక్షణలో, సిసి కెమెరాల నిఘా మధ్య నిర్వహించటం జరిగింది. సింగరేణి మహిళా డిగ్రీ , పీజి కళాశాలలో జరిగిన ఈ పరీక్షను జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్‌సి ఏజేఎం మురళీధర్ రావు, హెచ్ఓడి( విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్ పర్యవేక్షించారు. పరీక్ష పూర్తిగా మెరిట్ పై ఆధారపడి ఉంటుందని, దళారులకు ఎలాంటి ప్రమేయం ఉండదని, వారిని నమ్మి ఎవరూ మోసపోవద్దని సూచించారు.ఈ పరీక్ష ఫలితాలు ఆదివారం రాత్రి నుంచే సింగరేణి వెబ్ సైట్ మరియు సింగరేణి ప్రధాన కార్యాలయ ముఖద్వారం వద్ద నోటీస్ బోర్డుద్వారా తెలియజేయటం జరుగుతుంది అని తెలియజేశారు. ఈ పరీక్ష నిర్వహణ పరిశీలనలో ఇంచార్జ్ జిఎం ( పర్సనల్) వెల్ఫేర్ , సిఎస్ ఆర్ శ్రీ జి.వి.కిరణ్ కుమార్, జిఎం(పర్సనల్) ఈఈ & ఆర్‌సి శ్రీ ఏజేఎం మురళీధర్ రావు మరియు హెచ్ఓడి( విజిలెన్స్) పి.రాజీవ్ కుమార్, డిజిఎం(పర్సనల్) పి.వేణు గోపాల రావు, డివై.పిఎం డి.నాగేశ్వర రావు, ఏరియా సెక్యూరిటీ అధికారి జాకీర్ హుస్సేన్, విజిలెన్స్ ఆఫీసర్లు ఎండి .గౌసుద్దీన్, బి. సమ్మయ్య , సీనియర్ పిఓ పి.కాంతా రావు, మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ శ్రీమతి డాక్టర్ చింతా శారద, ఇతర అధికారులు, విజిలెన్స్ & సెక్యూరిటీ సిబ్బంది, ఉద్యోగులు పాల్గొన్నారు.

## భద్రాచలం టీఎస్–యుటిఎఫ్ మండల కమిటీ ఎన్నిక



**భద్రాచలం, నవంబర్ 30,ప్రజాజ్యోతి :** భద్రాచలం ప్రాంతీయ కార్యాలయంలో నిన్న సాయంత్రం 6 గంటలకు టీఎస్ యుటిఎఫ్ 12వ మండల మహాసభను ఘనంగా నిర్వహించారు. ఈ సభకు రాష్ట్ర కార్యదర్శి బి. రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం. వెంకటేశ్వర్లు, జిల్లా అధ్యక్షుడు బి. మురళీమోహన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ మహాసభలో మండల ప్రధాన కార్యదర్శిగా పి.ఎస్.వి. ప్రసాద్ బాబు, మండల అధ్యక్షుడిగా కొమరం శ్రీనివాస్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అలాగే మండల ఉపాధ్యక్షులుగా కె.ఎం. కరుణ్ కుమార్, కే. పుష్పలత, మండల కోశాధికారిగా ఎస్. ఆశాలత, మండల కార్యదర్శులుగా బి. బాలాజీ, బి. నాగలక్ష్మి , జే. జనార్ధన్, టి. పూజిత, డి. అపర్ణలను ఎన్నుకున్నారు. కుటుంబ సంక్షేమ నిధి మండల కన్వీనర్‌గా కే. సైదులు, మండల మహిళా కార్యదర్శిగా టి. సునీత గారిని ఎన్నిక చేశారు.

## నిజాయితీని చాటుకున్న పాత్రికేయుడు గాంధీ

- - బస్సులో నగదుతో దొరికిన పర్సును కండక్టర్ కి అప్పగింత




**బూర్గంపహాడ్,నవంబర్30 (ప్రజా జ్యోతి ):** బూర్గంపహాడ్ మండలం ఓ దినపత్రికలో పాత్రికేయునిగా పనిచేస్తున్న తేజావత్ గాంధీ తన నిజాయితీని చాటుకున్నాడు.ఆదివారం ఉదయం పని నిమిత్తం కొత్తగూడెం నుండి మణుగూరు వెళ్ళే బస్సులో ప్రయాణిస్తున్నాడు.ఈ క్రమంలో ఓ సీటుపై పర్సు పడి ఉండటం చూశాడు. దానిని పరిశీలించగా పర్సులో కొంత నగదుతో పాటు ఏటీఎం కార్డ్స్,పలు ముఖ్యమైన కార్డులు సైతం ఉండడం గమనించారు.ఆ పర్సు వరంగల్ జిల్లాకు చెందిన ఓ పాత్రికేయుడిదిగా గుర్తించి వెంటనే గాంధీ స్పందించి ఆ పర్సును బస్సు కండక్టర్ మాలుంబీ కి అందజేశారు.అనంతరం పర్సులో ఉన్న ఫోన్ నెంబర్ ఆధారంగా బాధితుడికి సమాచారం అందించారు. విషయం తెలుసుకున్న సదరు వరంగల్ పాత్రికేయుడు కొత్తగూడెం చేరుకోగా,ఆర్టీసీ డిపో మేనేజర్ సమక్షంలో పర్సును ఆయనకు సురక్షితంగా అప్పగించారు.తోటి విలేకరి పట్ల బాధ్యతగా వ్యవహరించి,నిజాయితీ చాటుకున్న తేజావత్ గాంధీని బస్సులోని ప్రయాణికులు,స్థానికులు,తోటి పాత్రికేయులు అభినందించారు.

## ఐ ఎన్ టి యు సి 327 యూనియన్లో చేరిన దానం



**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 30, ప్రజా జ్యోతి** ఐ ఎన్ టి యు సి అను బంధ విద్యుత్తు కార్మిక సంఘం తెలంగాణ స్టేట్ ఎలక్ట్రిసిటీ ఎంప్లాయిస్ యూనియన్ 327లో దానం నరసింహరావు చేరారు , ఆదివారం హన్మకొండలోని పల్లా రవీందర్ రెడ్డి భవన్లో జరిగిన కార్యక్రమంలో యూనియన్ జనరల్ సెక్రటరీ ఇనుగాల శ్రీధర్ అధ్యక్షతన దానం నరసింహారావు చేరారు. దానం కే టి పి ఎస్ 15 35 యూనియన్ లో అనేక పదవుల లో ఉండి అనేకమంది కార్మికుల సమస్యలను పరిష్కరించిన చరిత్ర ఉంది, అదేవిధంగా ఆయన కేటీపీఎస్ ఎంప్లాయిస్ కోఆపరేటివ్ సొసైటీ మాజీ అధ్యకులు గా పని చేయగా ప్రస్తుత డైరెక్టర్ గా . 1535 యూనియన్ జెన్కో ఆర్గనైజ్ సెక్రెటరీ గా ఉన్నారు. ఆ యూనియన్ కు రాజీనామా చేసి 327 లో చేరారు. ఈ సందర్భంగా యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీధర్ దానంకు కండువా కప్పి ఆహ్వానించారు, దానం 327 యూనియన్ లోకి రావడం పట్ల పలువురు కార్మికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జెన్కో ప్రెసిడెంట్ పిన్నింటి మాధవరావు , జన్కో సెక్రటరీ చిరుతాని సాయిబాబు , జిల్లా లేబర్ సెల్ చైర్మన్ భద్రాద్రి కొత్తగూడెం సాదం రామకృష్ణారావు, జెన్కో వర్కింగ్ ప్రెసిడెంట్ జక్కుల రమేష్ , పాల్గొన్నారు.

## అక్రమ ఎస్టీ సర్టిఫికెట్ తో గిరిజనేతరులు నామినేషన్

- జి ఎస్ పీ రాష్ట్ర అధ్యక్షులు పాయం ఆరోపణ.



**చర్ల, నవంబర్ ౩౦:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం చర్ల మండల కేంద్రంలో పూణేం వరప్రసాద్ అధ్యక్షతన జిఎస్పీ సమావేశం నిర్వహించారు .ఈ సమావేశం లో గోండ్వానా సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు పాయం సత్యనారాయణ మాట్లాడుతూ చర్ల మండలంలో కొన్ని పంచాయతీలో ముఖ్యంగా లింగాపురం పంచాయతీలో లంబాడి సామజిక వర్గానికి చెందిన అభ్యర్థిని కాంగ్రెస్ ఒక వర్గం సపోర్ట్ చేసి సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేయడంలో ఆదివాసుల ఆత్మగౌరాన్ని కించపరిచే విధంగా ఉన్నదని . రాష్ట్రంలో ముఖ్యంగా లంబాడాల మీద ఉద్యమాలు తీవ్రతంగా కొనసాగుతున్న సందర్భంలో కాంగ్రెస్ నాయకులు పున పరిశీలన చేసుకోవాలని అన్నారు.చర్ల మేజర్ పంచాయతీలో కూడా కొన్ని వార్డులలో బోగస్ సర్టిఫికెట్తో రిజర్వ్ స్థానాల్లో నామినేషన్ దాఖలు చేశారని మా దృష్టికి వచ్చాయని వాటిపై పూర్తి విచారణ చేసి జిల్లా కలెక్టర్ కి ఫిర్యాదు చేస్తామని అన్నారు . ఈ కార్యక్రమంలో ఇర్పా ప్రకాష్. ఎలకం ఆదినారాయణ. రేగా ఆంధ్ర య్యా. బేతా ప్రసాద్. పాల్గొన్నారు..

## నామినేషన్ పరిశీలన పత్రాల సెంటర్లను పరిశీలించిన ఎంపీడీవో



**పినపాక, నవంబర్ 30 ( ప్రజాజ్యోతి) :** తొలి విడత నామినేషన్ల ఘట్టం ముగియడంతో ఆదివారం జరుగుతున్న నామినేషన్ పత్రాల పరిశీలనను (Scrutiny) పినపాక ఎంపీడీవో సంకీర్త్ పరిశీలించారు. మండలంలో ఆరు నామినేషన్ ఆయన పరిశీలించారు. సిబ్బందికి తగు సూచనలు సలహాలు చేశారు. గ్రామాల్లో సర్పంచ్ గా, వార్డు సభ్యుడిగా చక్రం తిప్పాలని కలలు కంటున్న ఆశావహుల భవితవ్యం ఈ ఒక్క రోజుతో తేలిపోనుంది. చిన్న పొరపాటు దొర్లినా, సంతకం తేడా వచ్చినా నామినేషన్ చెత్తబుట్ట దాకలవుతుంది. పూర్తిస్థాయిలో దరఖాస్తులను ఎన్నికల అధికారులు పరిశీలిస్తున్నారు.

## నామినేషన్ స్వీకరణ కేంద్రాన్ని తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**కొత్తగూడెం కలెక్టరేట్, నవంబర్ 30, ప్రజా జ్యోతి** గ్రామ పంచాయతీ ఎన్నికలను పురస్కరించుకుని పాల్వంచ మండల పరిధిలోని కోడిపుంజుల వాగు గ్రామ పంచాయతీలో నిర్వహిస్తున్న నామినేషన్ల స్వికరణ కేంద్రాన్ని కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆదివారం తనిఖీ చేశారు. సర్పంచ్, వార్డు స్థానాల ఎన్నిక కోసం జారీ చేసిన నోటిఫికేషన్ వివరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎలాంటి తప్పిదాలు, పొరపాట్లకు తావులేకుండా ఎన్నికల ప్రక్రియను నిర్వహించాలని సూచించారు. నామినేషన్ సెంటర్ వద్ద హెల్ప్ డెస్క్ తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని, అవసరమైన వారికి సహాయ సహకారాలు అందించాలని సూచించారు. రాష్ట్ర ఎన్నికల సంఘం నియమ, నిబంధనలకు అనుగుణంగా విధులు నిర్వహించాలని, ఎట్టి పరిస్థితుల్లోనూ సొంత నిర్ణయాలను అమలు చేయకూడదని అన్నారు. విధుల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండాలని, ఎన్నికల ప్రవర్తన నియమావళి తు.చ తప్పకుండా అమలయ్యేలా చూడాలన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థుల వ్యయ పరిమితిని పక్కాగా లెక్కించేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని సూచించారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు కొత్త బ్యాంకు అకౌంట్ తెరిచి, ఆ అకౌంట్ ద్వారానే ఎన్నికల లావాదేవీలు నిర్వహించాల్సి ఉంటుందని సూచించారు. దీనిని దృష్టిలో పెట్టుకుని ఎన్నికల అవసరాల నిమిత్తం కొత్త బ్యాంకు అకౌంట్ కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులకు ఆయా బ్యాంకులు వెంటనే అకౌంట్ ఓపెన్ చేసేలా చూడాలన్నారు. కలెక్టర్ వెంట స్థానిక అధికారులు ఉన్నారు.



# యువతను జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో నిలపడమే లక్ష్యం...

- - "చెమట చుక్కలకు తర్ఫీదు కార్యక్రమ ప్రారంభోత్సవంలో సీఎండీ ఎన్.బలరామ్






**కొత్తగూడెం సింగరేణి, నవంబర్ 30 – ప్రజాజ్యోతి:** సింగరేణి ప్రాంతంలో విద్యావంతులైన యువతీయువకలను జాతీయ , అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దేందుకు సింగరేణి తరపున కృషి చేస్తున్నట్లు సీఎండీ ఎన్.బలరామ్ తెలిపారు. ముఖ్యంగా దేశ, విదేశాల్లో విద్యా, ఉపాధి అవకాశాలపై అవగాహన, స్ఫూర్తిదాయకమైన వ్యక్తుల సందేశాల ద్వారా ఉన్నత లక్ష్యాలను ఎంచుకునేలా ప్రేరణ నింపేందుకు వీలుగా చెమట చుక్కలకు తర్ఫీదు పేరిట వినూత్న కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క మల్లు ఆదేశాల మేరకు సింగరేణి వ్యాప్తంగా ఈ కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు వివరించారు. ఆదివారం కొత్తగూడెం ఏరియాలోని ఆర్.సి.ఓ.ఎ క్లబ్, రుద్రంపూర్ నందు "చెమట చుక్కలకు తర్ఫీదు" పై అవగాహన కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. జాబ్ మేళాల ద్వారా ఉపాధి అవకాశాలు కల్పించడమే కాకుండా ఈ కార్యక్రమంలో ద్వారా ప్రతిభావంతులైన యువత వద్దకు విషయ నిపుణులను తీసుకొచ్చి అవగాహన కల్పించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో నిపుణులు, క్లౌడ్ సీల్స్ సంస్థ సీఈవో శ్రీనివాస్ పల్లె మాట్లాడుతూ.. సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టిన ఈ కార్యక్రమం ఎంతో వినూత్నమైనదన్నారు. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో మన సత్తా చాటేందుకు ఎన్నో అవకాశాలు ఉన్నాయన్నారు. తాను సింగరేణి విశ్రాంత కార్మికుడి బిడ్డనే అని, ఇప్పుడు లండన్‌లోనూ కార్యకలాపాలు నిర్వహించే కంపెనీని నిర్వహిస్తున్నాని తెలిపారు. శ్రమ శక్తికి నైపుణ్యాలను జోడించడం ద్వారా లక్ష్యాలను చేరుకోవడం సాధ్యమవుతుందని స్ఫూర్తిదాయక సందేశం ఇచ్చారు. ఈ కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో విశిష్ట అతిథులుగా డైరెక్టర్ (ఆపరేషన్స్) ఎల్.వి. సూర్యనారాయణ, డైరెక్టర్ (ఈ&ఎం) ఎం. తిరుమల రావు మాట్లాడారు. గుర్తింపు, ప్రాతినిధ్య సంఘం, అధికారుల సంఘం నుంచి శ్రీ వాసిరెడ్డి సీతారామయ్య, శ్రీ త్యాగరాజన్, నర్సింహారావులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి కొత్తగూడెం ఏరియా జీఎం శ్రీ షాలెం రాజు సభాధ్యక్షత వహించి ప్రారంభోపన్యాసం చేశారు. జిఎం (పర్సనల్ )జి.వి కిరణ్ కుమార్, ఎస్.ఓటు జిఎం జీవి కోటిరెడ్డి, డిజిఎం (పర్సనల్) జీవి మోహన్ రావు, డిజిఎం (ఐఈ) ఎన్. యోహాన్, డిజిఎం (ఈ&ఎం) ఏరియా వర్క్ షాప్ జె. క్రిస్టఫర్, కార్పొరేట్ నుండి డి.జి.ఎం (పర్సనల్) బి.శివకేశవరావు, సీనియర్ పిఓ మజ్జి మురళి, ఫైనాన్స్ మేనేజర్ ఎం రమేష్, ఇతర సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## జన్మదినం సందర్భంగా దివ్యాంగురాలికి చేయూత





**చర్ల, నవంబర్ ౩౦:(ప్రజా జ్యోతి ):** చర్ల మండలంలో ఆదివారం సినియర్ పాత్రికేయుడు సేవా భావం కలిగిన అపారమైన ఆధ్యాత్మిక భావం గల శివరాజుల కిషోర్ కుమార్ జన్మదిన సందర్భంగా సంబాసర్తీ వెంకట్ సారమ్మ దంపతుల కుమార్తె దివ్యాంగురాలు శ్రీ మహాలక్ష్మీ కి 25 కిలోల బియ్యం నిత్యవసర సరుకులను మిత్ర బృందం అందజేశారు. ఈ సందర్భంగా బి ఆర్ ఎస్ మండల యూత్ అధ్యక్షులు అంబోజు సతీష్ మాట్లాడుతూ పుట్టినప్పటి నుంచి శారీరకంగా మానసికంగా ఎదుగుదల లేకుండా గత 14 సంవత్సరాలుగా మంచానికే పరిమితమైందని. వాళ్ళ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని మా మిత్రుడి పుట్టిన రోజు సందర్భంగా ఈ చీరు సాయం అందించడం జరిగిందన్నారు. అనంతరం యువ న్యాయవాది పరిటాల సంతోష్ కుమార్ మాట్లాడుతూ మిత్రుల పుట్టినరోజు పెళ్ళి రోజు అంటూ వృధా ఖర్చు పెట్టకుండా నాలుగురికి ఉపయోగపడే విధంగా సేవా కార్యక్రమాలను చేపట్టాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో యువ నాయకుడు మద్ది లక్ష్మీనరసింహారెడ్డి, ముసలి సతీష్, బొబ్బిలి పాటి రవికిరణ్ , రామలక్ష్మణ్ , మహేష్ ,ప్రేమ్, పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి దర్శనానికి భక్తుల రద్దీ.





**పాల్వంచ(టౌన్ ),నవంబర్ 30(ప్రజా జ్యోతి):** కేశవాపురం–జగన్నాథపురం గ్రామాల శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి )లో ఆదివారం భారీగా భక్తులు అమ్మవారిని దర్శించుకున్నారు. కార్తీకమాసం సందర్భంగా ప్రత్యేక అభిషేకాలు, బోనాల సమర్పణ, వాహనపూజలు,తలనీలాలు, మొక్కులు నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం చేసిన ఏర్పాట్లను కార్యనిర్వాహణాధికారి ఎన్. రజనీకుమారి,చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు,ధర్మకర్తలు పర్యవేక్షించారు.

తేదీ: 04.12.2025 – పెద్దమ్మగుడిలో చండీహోమం

శ్రీ కనకదుర్గ దేవస్థానము (పెద్దమ్మగుడి)లో డిసెంబర్ 4వ తేదీ గురువారం విశిష్ట చండీహోమం నిర్వహించబడుతుంది. ఈ హోమంలో పాల్గొనే భక్తులకు అమ్మవారు ఆయురారోగ్యాలు,ఐశ్వర్యాలు ప్రసాదించి ఆర్థిక ఇబ్బందులు తొలగిస్తారని వేదాలు తెలియజేస్తున్నాయి. హోమంలో పాల్గొనదలచిన భక్తులు ముందుగానో లేదా అదేరోజునో రూ. 2516/ – చెల్లించి టికెట్ పొందాలి. దంపతులకు శేషవస్త్ర ప్రసాదాలు, ఉచిత అన్నప్రసాదం ఏర్పాటు చేయబడుతుంది. ప్రత్యక్షంగా రాలేని భక్తుల పేర సంకల్పం చేసి హోమం నిర్వహించబడుతుంది.

## తలతోకలేని రిజర్వేషన్లపై పాండు రంగా పురం గ్రామ ప్రజల ఆవేదన.



**పాల్వంచ టౌన్, నవంబర్ 30 (ప్రజాజ్యోతి):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలంలోని పాండురంగాపురం గ్రామంలో ఎన్నికల రిజర్వేషన్లపై తీవ్రమైన ఆందోళనలు చెలరేగాయి.గ్రామంలో ఎస్టీ జనాభే లేకపోయినా నాలుగు వార్డులకు ఎస్టీ రిజర్వేషన్,సర్పంచ్ పదవికి ఎస్టీ మహిళ రిజర్వేషన్ కేటాయించడాన్ని గ్రామస్థులు తీవ్రంగా వ్యతిరేకించారు. గ్రామంలో మొత్తం ఎనిమిది వార్డులు ఉండగా. 4 వార్డులు ఎస్టీ, 4 వార్డులు జనరల్, సర్పంచ్:ఎస్టీ మహిళ గా రిజర్వేషన్ చేసినట్లు వెలుగు చూసింది.గ్రామంలో ఒక్క ఎస్టీ పర్సన్ కూడా లేని పరిస్థితిలో ఈ విధమైన రిజర్వేషన్లు ఎలా అమల్లోకి వచ్చాయనే ప్రశ్నలను ప్రజలు లేవనెత్తుతున్నారు."ఎస్టీలు లేని గ్రామంలో ఎస్టీలకు పదవులు ఎలా కేటాయిస్తారు?" అంటూ స్థానికులు అధికారులపై ఆక్షేపించారు. ఈ అన్యాయ రిజిస్ట్రేషన్‌పై స్థానికులు ఒక్కటిగా నిలిచి,పార్టీలకు అతీతంగా ఎన్నికలను బహిష్కరిస్తున్నట్లు ప్రకటించారు.రిజర్వేషన్ కేటాయింపుల్లో జరిగిన అన్యాయం, అవగాహన లోపం,అధికారులు పరిశీలించకపోవడంపై గ్రామ ప్రజలు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. గ్రామం మొత్తం ఎన్నికల ప్రక్రియకు దూరంగా ఉండాలని నిర్ణయించుకోవడం స్థానికంగా పెద్ద చర్చగా మారింది.

## కాంగ్రెస్ ను నమ్మే స్థితిలో ప్రజలు లేరు.

- వారికి బుద్ధి చెప్పే సమయం వచ్చింది... బిఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా
- బి ఆర్ఎస్ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వర రావు ఆధ్వర్యంలో 30 కుటుంబాలు బిఆర్ఎస్ లో చేరిక





**అశ్వారావుపేట , నవంబర్ 30,ప్రజా జ్యోతి :** మాయ మాటలు చెప్పి మోసం చేసే కాంగ్రెస్ ను నమ్మే స్తితిలో ప్రజలు లేరని వారికి బుద్ధి చెప్పే సమయం వచ్చిందని బిఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్యే మెచ్చా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని అనంతారం గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన బానోత్ రత్న కిషోర్, నూనావత్ అనూషదేవి, బానోత్ రాము, కాకా వెంకటేష్, శేఖర్ ప్రసాద్ తదితర సుమారు 30 కుటుంబాలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు వారికి మాజీ ఎమ్మెల్యే మెచ్చా పార్టీ కండువాలు కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా మెచ్చా మాట్లాడుతూ అధికారంలోకి వచ్చేందుకు అనేక అబద్దాలు చెప్పిన కాంగ్రెస్ నాయకులు నమ్మి ఓట్లేసిన ప్రజలను గాలికి వదిలేసారన్నారు. ప్రజలను అమాయకులు అనుకునే వారికి సరైన సమయంలో వారంటే ఏంటో చూపిస్తారని అభివృద్ధి సంక్షేమాన్ని గాలికి వదిలేసిన కాంగ్రెస్ పార్టీ తగిన మూల్యం చెల్లించుకుంటుందన్నారు. రానున్న పంచాయతీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని అన్ని పంచాయతీల్లో బిఆర్ఎస్ మంచి మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షులు జుజ్జూరి వెంకన్న బాబు, మాజీ జెడ్పిటిసి సున్నం నాగమణి, యూఎస్ ప్రకాష్ రావు, రాజమోహన్ రెడ్డి, చందా లక్ష్మీ నరసయ్య, గుడవర్తి వెంకటేశ్వరరావు, నారం రాజశేఖర్, కొప్పుల రాంబాబు, పద్దం శీను,సోమ్లు, మిండా దుర్గారావు, మోటూరి మోహన్ తదితరులు పాల్గొన్నారు..